
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 125 | ఆదివారం 30 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-




## వెలిగొండతో రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు



- 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు..
- నాడు శంకుస్థాపన చేసిన చంద్రబాబు చేతుల మీదుగానే నేడు జాతికి అంకితం
- వెలిగొండతో కరువు, వలసలకు శాశ్వత పరిష్కారం

వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అంకుశం ప్రతినిధిఅమరావతి, ఆగస్టు 30:** దశాబ్దాలుగా కరువుతో అల్లాడుతున్న ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, వైఎస్ఆర్ కడప జిల్లాల్లోని మెట్ట ప్రాంతాల రైతుల జీవితాల్లో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కొత్త వెలుగులు నింపబోతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును జాతికి అంకితం చేయనున్న సందర్భం రాష్ట్ర సాగునీటి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. శ్రీశైలం జలాశయం నుంచి 43.53 టీఎంసీల కృష్ణా వరద జలాలను నల్లమల కొండల గుండా మళ్లించి, మొత్తం 4,47,300 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో వెలిగొండ ప్రాజెక్టును రూపొందించారని మంత్రి తెలిపారు. మార్కాపురం జిల్లాలో 3,08,700 ఎకరాలు, ప్రకాశం జిల్లాలో 27,400 ఎకరాలు, వైఎస్ఆర్ కడప జిల్లాలో 27,200 ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 84,000 ఎకరాలకు సాగునీరు అందేలా ప్రాజెక్టు రూపకల్పన జరిగిందన్నారు. వెలిగొండ అంటే కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టు కాదు. తరతరాలుగా కరువుతో పోరాడిన రైతుకు భరోసా.. నీటి కోసం ఎదురుచూసిన గ్రామాలకు జీవనాధారం.. ఉపాధి కోసం వలస వెళ్లిన కుటుంబాలకు సొంత గడ్డపైనే - మిగతా2లో

## విశాఖలో ఏఐజీ ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్



- ప్రపంచస్థాయి హెల్త్ కేర్, అకడమిక్ అండ్ రీసెర్చ్ హబ్ ఏర్పాటు
- రూ.2వేల కోట్ల పెట్టుబడి, 9వేల మందికి ఉద్యోగాల కల్పన

**అంకుశం ప్రతినిధిఅమరావతి: ఆగస్టు 30** ప్రజాప్రభుత్వ పాలనలో విశాఖపట్నం అంతర్జాతీయ నగరంగా రూపుదిద్దుకుంటోంది. విశాఖలో ప్రపంచస్థాయి మౌలిక మౌలిక వసతులు, పారిశ్రామికాభివృద్ధికి ప్రజాప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖకు ఆసియాలోనే ప్రసిద్ధి చెందిన ఏఐజీ ఆసుపత్రి అందుబాటులోకి రానుంది. విశాఖలోని ఎండాడ ప్రాంతంలో ఏఐజీ హాస్పటల్స్ నిర్మాణానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఆసుపత్రి ఏర్పాటు ద్వారా ఏపీ వాసులు ఇకపై హైదరాబాద్ వెళ్లే పనిలేకుండానే మెరుగైన వైద్యం రాష్ట్రంలోనే అందుబాటులోకి రానుంది.

రూ.2వేల కోట్ల పెట్టుబడి, 9వేల మందికి ఉద్యోగాల కల్పన

విశాఖలో నెలకొల్పనున్న ఏఐజీ ఆసుపత్రి ద్వారా సంస్థ దశలవారీగా ఐదేళ్లలో 2వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 9వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. పూర్తిస్థాయి నిర్మాణం పూర్తయ్యే నాటికి ఆసుపత్రి సామర్థ్యం వెయ్యి పడకలకు చేరనుంది. ఓపీడీ సేవలు రోజుకు 5వేలు ఉండనున్నాయి. హైదరాబాద్ లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీకి చెందిన - మిగతా2లో

## ప్రధాని మోదీకి అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం చేసిన ఉజ్బెకిస్థాన్



- ‘ఓలియ్ దరాజలీ దోస్తిలిక్’ అవార్డును ప్రదానం చేసిన అధ్యక్షుడు మిర్జియోయెవ్
- 30కి పైగా అంతర్జాతీయ అవార్డులు అందుకున్న భారత నేతగా మోదీ రికార్డు
- తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు
- ఉజ్బెకిస్థాన్‌లో ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించిన ప్రధాని

## 1 నుంచి 10వ తరగతి పరీక్షల మూల్యాంకనంలో కీలక మార్పులు

- ఇక క్రాస్ వల్యుయేషన్!
- రాష్ట్ర తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షల మూల్యాంకన విధానంలో కీలక మార్పు
- జవాబు పత్రాలను ఇకపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కాకుండా ఇతర స్కూళ్ల టీచర్లతో క్రాస్ వాల్యుయేషన్






# విశాఖలో ఏఐజీ ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్

-మొదటిపేజీ తరువాయి
ఏఐజీ హాస్పిటల్స్.. విశాఖలో 9 ఎకరాల్లో ఆసుపత్రి క్యాంపస్, 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను ఏర్పాటుచేయనుంది. ఒకే క్యాంపస్‌లో వైద్య సేవలు, శిక్షణ, పరిశోధన, రోగులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని సదుపాయాలతో కూడిన కంప్లీట్ హెల్త్ కేర్ ఎకోసిస్టమ్ ను నెలకొల్పనుంది. మొదటి దశలో టవర్-ఏ, టవర్-బి నిర్మాణాలను 650 పడకల సామర్థ్యంతో 2028 అక్టోబర్ నాటికి పూర్తిచేయనున్నారు. రెండో దశలో టవర్-సి నిర్మాణాన్ని 350 పడకల సామర్థ్యంతో రెండేళ్లలో పూర్తిచేయనున్నారు. ఔట్‌పేషెంట్ విభాగాన్ని రోజుకు సుమారు 5వేల మంది రోగులకు సంప్రదింపులు అందించే విధంగా రూపొందించారు.

**50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలు ఏర్పాటు**
హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్స్‌లో అందించే పూర్తిస్థాయి వైద్య సేవలను ప్రతిబింబించేలా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలు ఉండనున్నాయి. ప్రత్యేక మాతా శిశు విభాగం ఏర్పాటుచేయనున్నారు. ప్రత్యేకంగా కేటాయించిన 2.5 ఎకరాల ప్రాంగణంలో నర్సింగ్ కళాశాల, నర్సింగ్ సిబ్బంది కోసం హాస్టల్ నిర్మించనున్నారు. అనుబంధ ఆరోగ్య సేవలు, సాంకేతిక సిబ్బందికి పారామెడిక్ ట్రైనింగ్ సెంటర్ నెలకొల్పనున్నారు. నిరంతర విద్యా కార్యకలాపాల కోసం 500 సీట్ల ఆడిటోరియం నిర్మించనున్నారు. క్లినికల్ వ్యవస్థలోనే రీసెర్చ్ ల్యాబ్, ూ× సెంటర్ ఏర్పాటుచేయడం జరుగుతుంది. విజిటింగ్ ఫ్యాకల్టీ, డాక్టర్స్ కోసం వసతి, రోగుల సహాయకులు, బంధువుల కోసం తక్కువ ఖర్చుతో కూడిన వసతి కల్పిస్తారు. ఆసుపత్రి పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత వెయ్యి మంది వైద్యులు సేవలందించనున్నారు. వైద్యరంగంలో ఏఐజీ హాస్పిటల్స్ కు 30 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. హైదరాబాద్‌లో 3 యూనిట్లు, 1,400కు పైగా పడకలు, 350కు పైగా ×జఖ పడకలు, 600కు పైగా వైద్యులు, హెల్త్ కేర్ నిపుణులు ఉన్నారు. ఇప్పటివరకు 10 లక్షలకు పైగా రోగులకు చికిత్స అందించారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ట్రోఇంటెస్టైనల్ ఎండోస్కోపీ యూనిట్‌కు ఏఐజీ హాస్పిటల్స్ నిలయంగా ఉంది.

# వెలిగొండతో రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు

-మొదటిపేజీ తరువాయి
బతికే అవకాశం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావం, నీటి వసతుల లేమి కారణంగా ప్రజలు కరువు కాటకాలను ఎదుర్కొంటూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవని అన్నారు. వెలిగొండ ద్వారా సాగునీటితో పాటు కరువు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో లక్షలాది ప్రజలకు సురక్షిత తాగునీటి భరోసా లభిస్తుందని మంత్రి తెలిపారు. 4 జిల్లాల్లోని 30 మండలాలకు చెందిన 15.25 లక్షల మందికి కాలువల నెట్‌వర్క్ ద్వారా తాగునీటి సౌకర్యం, పశ్చిమ ప్రకాశంలోని 7 నియోజకవర్గాల్లో 1,657 ఆవాసాలకు తాగునీటి ప్రయోజనం కలగనుందన్నారు. 23 లక్షల ప్రజానీకానికి తాగునీరు అందించేందుకు ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారని తెలిపారు. నల్లమలసాగర్ జలాశయం నిండటం, కాలువలు--చెరువులకు నీరు చేరడం వల్ల ఆయకట్టు ప్రాంతాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగి మెట్ట ప్రాంత వ్యవసాయ ముఖచిత్రమే మారే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం 30 నుంచి 60 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు కొన్ని ప్రాంతాల్లో సుమారు 8 మీటర్ల లోతులోనే అందుబాటులోకి వచ్చే అవకాశముందని ప్రాజెక్టు నివేదిక అంచనా వేసిందని పేర్కొన్నారు. నాడు 1996లో వెలిగొండకు శంకుస్థాపన చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు. నేడు అదే ప్రాజెక్టును ప్రజలకు అంకితం చేసే చారిత్రక ఘట్టానికి ఆయన నాయకత్వం వహించడం అరుదైన సందర్భం. ఒక నాయకుడి దూరదృష్టి మూడు దశాబ్దాల తర్వాత లక్షలాది మంది ప్రజల జీవితాలను ఎలా మార్చగలదో చెప్పడానికి వెలిగొండ ప్రత్యక్ష నిదర్శనం అని అచ్చెన్నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పెండింగ్ పనులకు వేగం పెంచిందన్నారు. టన్నెల్-2లో మిగిలిన 4.924 కిలోమీటర్ల బోరింగ్‌ను 23 నెలల్లో పూర్తి చేయడం, హెడ్ రెగ్యులేటర్లు, సొరంగాలు, ఫీడర్ కాలువ తదితర కీలక పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కేవలం 26 నెలల్లో దాదాపు రూ.2,402 కోట్ల విలువైన పనులు పూర్తి చేసినట్లు, నల్లమల కొండల్లో దాదాపు 18.8 కిలోమీటర్ల పొడవుతో నిర్మించిన రెండు భారీ సొరంగాలు ఇంజినీరింగ్ అద్భుతమని మంత్రి పేర్కొన్నారు. ఈ రెండు సొరంగాల ద్వారా వరద సమయంలో కృష్ణా జలాలను నల్లమలసాగర్‌కు తరలించేలా వ్యవస్థను రూపొందించారని తెలిపారు. నల్లమలసాగర్ నుంచి తీగలేరు, గొట్టిపడియ, తూర్పు ప్రధాన కాలువల ద్వారా విస్తారమైన ఆయకట్టుకు సాగునీరు చేరుతుందని అన్నారు.
వెలిగొండ నీరు రైతు పొలానికి చేరితే అది కేవలం నీరు కాదు.. రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా. చెరువులు నిండుతాయి, భూగర్భ జలాలు పెరుగుతాయి, బోర్లు బతుకుతాయి, పంటలు పండుతాయి, గ్రామాల్లో ఉపాధి పెరుగుతుంది. ముఖ్యంగా కరువు కారణంగా జరిగే వలసలకు అడ్డుకట్ట పడుతుంది. అందుకే వెలిగొండను ఈ ప్రాంత ప్రజల జీవనరేఖగా చూడాలి అని అచ్చెన్నాయుడు అన్నారు. రైతుల సంక్షేమం, సాగునీటి భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. నదుల అనుసంధానం నుంచి పోలవరం వరకు, హంద్రీ--నీవా నుంచి వెలిగొండ వరకు నీటిని సంపద సృష్టించే శక్తిగా మార్చాలన్నదే చంద్రబాబు ఆలోచన. నేడు వెలిగొండ జాతికి అంకితం కావడం ఒక ప్రాజెక్టు ప్రారంభం మాత్రమే కాదు, కరువు సీమలో రైతుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే కొత్త అధ్యాయం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# గోరంట్ల మండల ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ ఎన్నిక.

## మండల కోర్ కమిటీ కన్వీనర్ గా కే యన్ బాబు ఎన్నిక.





**గోరంట్ల ఆగస్టు 30 సీమ వార్త సాయంత్రం** గోరంట్ల పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో గోరంట్ల మండలం నూతన కోర్ కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండల కేంద్రం లో ని చౌడప్ప భవన్ లో మాజీ మండల్ కన్వీనర్ పెద్దింటి రమేష్ బాబు ఆధ్వర్యంలో సత్య సాయి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన మండల స్థాయి ఎమ్మార్పీఎస్ ఒ ఎం ఎస్ పి తాత్కాలిక కమిటీలను ఎంఎస్పి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బోయపాటి బెనర్జీ మాదిగ, కదిరి ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్ మరియు వెంకటరమణమ్మ, రొద్దం బాబు మరియు రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మధు సూదన్ సూచనల మేరకు సీనియర్ నాయకులు మేకల క్రిస్టప్ప, మందల పల్లి గంగన్న, సైకిల్ నరసింహులు, తప్పేట నారాయణ లు కోర్ కమిటీ గా గోరంట్ల మండల కమిటీలో కే ఎన్ బాబు కన్వీనర్ గా సాకేతు కేశవ, వి గంగాధర్, బావన్న లక్ష్మన్, ఎమ్ సి లక్ష్మీనారాయణ మరియు మునీంద్ర లను నియమించామని ఓబులేసు, ఎస్ వి రమణ, వెంకట నర్సప్ప ఎమ్ ఈ ఎఫ్ సీనియర్ నాయకులు తెలిపిన ఈ కార్యక్రమంలో... సెప్టెంబర్ 9 వ తేదీ వరంగల్ లో జరుగు జాతీయ స్థాయి సమావేశం కు ఈరోజు నుండే ఉద్యమ కార్యాచరణ మొదలెడుతున్నామని గోరంట్ల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తామని బూదిలి లక్ష్మీపతి, వర్ల కొండ సురేష్, ఆంజనేయులు, రామ కృష్ణ, గంగాద్రి,చర్మాల విశ్వనాథ్, ఎమ్ ఈ ఎఫ్ నాయకులు నాగేష్, త్రివిక్రమ్, వినోద్ కుమార్,పీవీ నాగరాజు తెలిపారు

# క్రీడలు అభివృద్ధికి కృషి చేద్దాం..!!



ఈ కార్యక్రమంలో ఏపీ టెన్నిస్‌అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బాబ్జి ఖాదర్ బాషా, తైక్వాండో అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ వెంకటేశులు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి గువ్వల శ్రీకాంత్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, కుల్లాయి స్వామి,కిషోర్, రఘు, శ్రీనివాసులు, రవి, తిప్పయ్య ,మురళినాగరాజు, రమేష్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా సభ్యులు ఖాదర్ భాష, రమేష్, వెంకటకృష్ణ, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో టెన్నిస్ అసోసియేషన్ రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని, ప్రభాకర్ బాబు నాయకత్వంలో మరిన్ని టోర్నమెంట్లు నిర్వహించి. జిల్లాలో ప్రతిభ ఉన్న టెన్నిస్ క్రీడాకారులను గుర్తించి వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. ప్రభాకర్ బాబు అనేక సంవత్సరాలుగా అనేక క్రీడా సంఘాల్లో పనిచేసిన అనుభవం ఉన్నదని ఇప్పుడు టెన్నిస్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందేందుకు ఈ ఎంపిక ఎంతగానో ఉపయోగపడుతుందని మచ్చ రామలింగారెడ్డి అన్నారు.

## అనంత లో చంద్రన్న..!!







వివాహ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీర్వదించి.. వారికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన వధూవరులు, గుంతకల్లు ఎమ్మెల్యే, ఆర్టీసీ జోనల్ చైర్మన్ కుటుంబ సభ్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రూప్ ఫోటో దిగారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి శుభాకాంక్షలు తెలిపి బళ్లారి రోడ్డులో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షన్ హాల్ నుంచి మధ్యాహ్నం 03:10 గంటలకు బయలుదేరి నగరంలోని శిల్పారామం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ఌ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ శ్రీ రామ్ ....





**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 30** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం ఒక వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు పర్యటించారుగుంతకల్లు ఎమ్మెల్యే జయరాం కుమార్తె, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు కుమార్తె వివాహ వేడుకకు హాజరవడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికిన రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ , ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ . తదితర పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు

## చంద్రబాబు నాయుడు కి స్వాగతం పలికిన మాజీ శాసనసభ్యుడు వైకుంఠం ప్రభాకర్ చౌదరి



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 30** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం ఒక వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు పర్యటించారుగుంతకల్లు ఎమ్మెల్యే జయరాం కుమార్తె, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు కుమార్తె వివాహ వేడుకకు హాజరవడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికిన మాజీ శాసనసభ్యులు మాజీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి చంద్రబాబు ప్రభాకర్ చౌదరిని ఆప్యాయంగా పలకరించడం విశేషం అందరి చూపు ప్రభాకర్ చౌదరి వైపే పార్టీలో కనబడింది ఇటీవలనే ఆయన అనంతపురం శాసనసభ్యుడుపై అనేక ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే చంద్రబాబు ఎలా ప్రభాకర్ చౌదరితో వ్యవహరిస్తారు అని పార్టీ శ్రేణులు పార్టీ అగ్ర నాయకులు ఆసక్తిగా చూడడం కనిపించిందితదితర పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు

## పుట్టపర్తిలో 31 న రేవెన్యు భవన్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు**

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



**అంకుశం న్యూస్ పుట్టపర్తి,ఆగస్టు 30:** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గల రెవెన్యూ భవన్ (ఎస్.ఆర్. శంకరన్ హాల్) లో రేపు జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుంది.ప్రజలు ఈ మార్పును గమనించి సంబంధిత వేదికకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ నెల 31న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.
అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా రేవెన్యు భవన్కు వచ్చే అవసరం లేకుండా "ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.

## పల్లె ఉమాకు ధర్మవరం లో ఘనంగా నివాళులు అర్పించిన అధ్యాపక బృందం...



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 30**
శ్రీనివాస డిగ్రీ అండ్ పీజీ కళాశాల ధర్మవరం
బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ మాజీ కరస్పాండెంట్ కీర్తిశేషులు శ్రీమతి పల్లె ఉమా మేడం గారి 8వ వర్ధంతి సందర్భంగా గొట్లూరు లోనే వృద్ధాశ్రమం నందు వృద్ధులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస డిగ్రీ కళాశాల ధర్మవరం బృందం వారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## సీఎంను కలిసిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక మాజీ కార్యదర్శి రామలింగారెడ్డి



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ ఆగస్టు 30** అనంతపురం ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు కుమారుడు, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ కుమార్తె వివాహ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ని శిల్పారామం లోని హెలిప్యాడ్ నందు మర్యాదపూర్వకంగా మాజీ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి కలిశారు. నియోజవర్గ సమస్యలను వివరించారు.

# అనంతలో ఆగస్టు 31న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక,

**సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..**
**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 30 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో ఈనెల 31వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద పిలుపునిచ్చారుమీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో



"మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

**ఆగస్టు 31వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :**

ఆగస్టు 31వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.

# సహజ జీవనమే ఆరోగ్యానికి శాశ్వత పునాది

**ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డా. మంతెన సత్యనారాయణ రాజు**

**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 30**ప్రకృతికి అనుగుణంగా జీవించడం, సహజ ఆహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి, స్వచ్ఛమైన నీరు, గాలిని అలవాటుగా చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డా. మంతెన సత్యనారాయణ రాజు తెలిపారు.ఆయుష్, టీటీడీ ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో నిర్వహించిన "యోగ, ప్రకృతి వైద్యంతో ఆరోగ్య పరిరక్షణ" అవగాహన కార్యక్రమం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా డా. మంతెన సత్యనారాయణ రాజు మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో మారుతున్న ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లోపించడం, తగినంత విశ్రాంతి లేకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. సహజ ఆహారం, స్వచ్ఛమైన నీరు, స్వచ్ఛమైన గాలి, తగినంత విశ్రాంతి ఆరోగ్య సంజీవినిలోని నాలుగు ముఖ్య అంశాలని పేర్కొన్నారు. ఆరోగ్యంపై ముందుగానే శ్రద్ధ వహించి మంచి జీవన అలవాట్లు పాటిస్తే అనేక అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చున్నారు.

**భావోద్వేగ ఆరోగ్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం**

శ్రీ బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్, బెటర్ లివింగ్ సైన్స్, టెక్నాలజీ



అండ్ డిజిటల్ వెల్‌నెస్

శారీరక ఆరోగ్యంతో పాటు భావోద్వేగ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవడం అత్యంత అవసరమని బెటర్ లివింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ డిజిటల్ వెల్‌నెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ బాలకృష్ణ తెలిపారు. వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళన, కోపం, నిరాశ వంటి భావోద్వేగాలను సమతుల్యంగా నిర్వహించుకోవాలని సూచించారు. సానుకూల ఆలోచనలు.. ప్రశాంతమైన మనసు.. ఆనందమయ జీవితంకు బలమైన పునాదులని చెప్పారు. ప్రతిరోజూ కొంత సమయం యోగా, ధ్యానం, వ్యాయామానికి కేటాయించడంతో పాటు ప్రకృతితో మమేకం కావాలని, కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆప్యాయంగా గడపాలని సూచించారు. సమస్యలను చూసి ఆందోళన చెందకుండా పరిష్కార మార్గాలపై దృష్టి పెట్టడం ద్వారా ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత పెంపొందుతాయని తెలిపారు.

డిజిటల్ వెల్‌నెస్‌తో ఆరోగ్యకరమైన జీవనం

టెక్నాలజీ వినియోగంలో సమతుల్యతే ఆరోగ్యానికి మేలు

సాంకేతికత మన జీవితంలో అంతర్భాగంగా మారిన నేపథ్యంలో మొబైల్ ఫోన్, సోషల్ మీడియా, డిజిటల్ పరికరాల వినియోగంలో సమతుల్యత పాటించాలని శ్రీ బాలకృష్ణ సూచించారు. అవసరానికి మించి డిజిటల్ పరికరాలకు సమయం కేటాయించకుండా కుటుంబం, ప్రకృతి, వ్యాయామం, ఆధ్యాత్మిక చింతనకు సమయం ఇవ్వాలని తెలిపారు.

శారీరక ఆరోగ్యం -- భావోద్వేగ సమతుల్యత -- డిజిటల్ వెల్‌నెస్ ఈ మూడింటినీ సమన్వయం చేసుకున్నప్పుడే ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన, ఆనందమయ జీవితాన్ని గడపగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనందరాజు, ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ భూపతి నాయుడు, ఇతర అధికారులు, టీటీడీ ఉద్యోగులు, విశేష సంఖ్యలో పుర ప్రజలు పాల్గొన్నారు.

# పల్లె ఉమా 8వ వర్ధంతి సందర్భంగా జనసంద్రంగా మారిన పల్లె వ్యవసాయ క్షేత్రం

**అంకుశం న్యూస్,రాప్తాడు,ఆగస్టు:30 :** పేదల జీవితాల్లో వెలుగులు నింపిన అమృతమూర్తి,సేవామూర్తి,దివంగత పల్లె ఉమా 8వ వర్ధంతి సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు.ఆదివారం రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలోని పల్లె ఉమా ఘాట్ వద్ద జరిగిన వర్ధంతి కార్యక్రమం జనసంద్రంగా మారింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి,పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి,మనుమడు వియాన్,మనుమరాలు వన్షు,కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి,ఆయన సతీమణి సౌభాగ్యరాణి తదితర కుటుంబ సభ్యులు పల్లె ఉమా ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించి అశ్రు నివాళులు అర్పించారు.వెనుకబడిన రాయలసీమ విద్యాభివృద్ధికి విశేష కృషి పల్లె ఉమా కేవలం ఒక వ్యక్తి కాదని ఒక వ్యవస్థ అని కుటుంబ సభ్యులు,అభిమానులు కొనియాడారు.వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.పేద విద్యార్థులకు అండగా నిలవడంతో పాటు అనేక కుటుంబాలకు ఆపన్నహస్తం అందించిన ఆమె సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు.పేదల జీవితాల్లో వెలుగులు నింపిన దైవస్వరూపురాలిగా పల్లె ఉమా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు.ఆమె అందించిన ఆత్మీయత,అభిమానం,ఆదరణను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు.ప్రజలే దేవుళ్లుగా భావించే పల్లె కుటుంబం సేవా సంప్రదాయాన్ని కొనసాగిస్తోందని కుటుంబ సభ్యులు తెలిపారు.ఎలాంటి పదవిలో లేకపోయినా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ వారి కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్నారని అన్నారు.కులం, మతం,వర్గం,వర్ణం అనే తేడాలు లేకుండా ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయ సహకారాలు అందించడం పల్లె కుటుంబానికి అనవాయితీగా వస్తోందన్నారు.పల్లె ఉమా చూపిన సేవా మార్గాన్ని కుటుంబ సభ్యులు కొనసాగిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.భారీగా తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు పల్లె ఉమాకు నివాళులు అర్పించేందుకు పుట్టపర్తి నియోజకవర్గం



నుంచే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ,పార్థసారథి,ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు,దగ్గుపాటి వెంకటప్రసాద్,ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,రాష్ట్ర మాంసపు ఉత్పత్తుల కార్పొరేషన్ చైర్మన్ ప్రకాశ్ నాయుడు,రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు శ్రీనివాసమూర్తి,ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి,డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్,ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప,మాజీ డైరెక్టర్ రాయల్ మురళి,మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లా పల్లవి,రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్,బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్,బీజేపీ నాయకులు చిరంజీవి రెడ్డి,హరికృష్ణ, సురేంద్ర,జ్యోతి ప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆదినారాయణ,జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్,అబ్దుల్లా తదితరులు హాజరై నివాళులు అర్పించారు.టీడీపీ, బీజేపీ,జనసేనతో పాటు కాంగ్రెస్,సీపీఐ, సీపీఎం తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు,పల్లె ఉమా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పల్లె ఉమా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం, సేవా కార్యక్రమాలు పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా పల్లె ఉమా ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం అన్నదానం ,నిత్యవసర సరుకులు,దుస్తుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమానికి హాజరైన ప్రజలకు అన్నవితరణ చేశారు. పేదలకు నూతన వస్త్రాలు,నిత్యావసర సరుకులను అందజేశారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి,మనుమడు వియాన్,మనుమరాలు వన్షు, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి,సౌభాగ్యరాణి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పేదలకు నూతన వస్త్రాలు,నిత్యావసర సరుకులు అందజేశారు.పల్లె ఉమా సేవలు చిరస్మరణీయం పల్లె ఉమా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆమె చేసిన సేవలు,చూపిన ఆత్మీయత,పేదల పట్ల ఆమెకున్న మానవత్వం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాల నుంచి వేలాది మంది పల్లె అభిమానులు ,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు,పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఘన స్వాగతం పలికిన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్



**అంకుశం న్యూస్,అనంతపురం,ఆగస్టు:30:** గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు కుమారుడు వివాహ వేడుకకు హాజరయ్యేందుకు అనంతపురం నగరానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు.శిల్పారామం సమీపంలోని హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ సహచర ప్రజాప్రతినిధులు,టీడీపీ నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## తుర్కు యూనివర్సిటీ ప్రశంసా పత్రాన్ని అందుకున్న పరిమళ జ్యోతి



**పోరుమామిళ్ల, ఆగస్ట్ 30 (అంకుశం పత్రిక):** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల విద్యా విషయక అంశాల పరిశీలనకు సంబంధించి ఆగస్టు 17 నుండి ఫిన్లాండ్ లోని తుర్కు యూనివర్సిటీలో జరిగిన అంతర్జాతీయ పర్యటన కార్యక్రమం విజయవంతమైందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి పరిమళ జ్యోతి తెలిపారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా ఆధ్వర్యంలో రాష్ట్రం నుండి 29 మంది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ బృందం ఫిన్లాండ్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే.. వెళ్ళిన బృందం ఈనెల 17వ తేదీ నుండి 26వ తేదీ వరకు శిక్షణా కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పలు విద్యావిధానాలపై పూర్తి అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో కాశి నాయన మండలం, రెడ్డి కొట్టాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ జి టి గా విధులు నిర్వహిస్తున్న హరిత ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ బండి పరిమళ జ్యోతిని తుర్కు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ , పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా సమక్షంలో ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండి పరిమళ జ్యోతి మాట్లాడుతూ... ఈ పర్యటన ఎంతో అనుభూతినిచ్చిందని ఇంతటి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర విద్యా శాఖా మాత్యులు నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

## డా. మధుసూదన్ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్




**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:30:** సత్యసాయి జిల్లా బీసీహెచ్ఎస్ గా సేవలందించిన డా.మధుసూదన్ పదవీ విరమణ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.మధు సూదన్ ని శాలువాతో సత్కరించి,పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వైద్య రంగంలో ఆయన అందించిన సేవలను ఎమ్మెల్యే అభినందించారు. ప్రజలకు సేవ చేయడంలో ఆయన చూపిన అంకితభావం,బాధ్యతాయుతమైన సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని డా. మధుసూదన్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ



**రాప్తాడు అంకుశం న్యూస్ ఆగస్టు 30** క్రీడలతోనే మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ చేకూరుతుందని ఎస్.వి.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వి.బీ.ఆర్.శర్మ, చైర్మన్ బీ.వీ. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్ర రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ వెన్నెపూస రమాకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని హంపాపురం సమీపంలో ఉన్న ఎస్.వి.ఐ .టి లో ఆదివారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించగా, వారు ఎంతో ఉత్సాహంతో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

ఈ సందర్భంగా కళాశాల నిర్వాహకులు మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని, ఇవి శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు జట్టుగా కలసి పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ?ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.వీ. రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ ఏ. చంద్రబాబు, ఫిజికల్ డైరెక్టర్ ఓంకారేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించడం పూర్వజన్మ సుకృతం-మంత్రి సుభాష్

## విద్యాభివృద్ధి కోసం యావదాస్తిని దానం చేసిన మహోన్నత సంఘసంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 30:** శెట్టిబలిజ జాతి పితామహుడు, కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని గుబ్బలవారి పాలెంలో దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆవిష్కరించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి సేవలను, త్యాగాలు మరువలేనివని విద్యాభివృద్ధి కోసం తన యావదాస్తిని దానం చేసిన గొప్ప సంఘసంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి అని మంత్రి కొనియాడారు. సమాజంలో విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్మి తన ఆస్తులను సైతం విద్యాభివృద్ధికి వినియోగించిన దోమ్మేటి సేవలు చిరస్మరణీయమని కులాల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు దొమ్మేటి వెంకటరెడ్డి విశేష కృషి చేశారని, శెట్టిబలిజ సమాజానికి ఆ పేరును నామకరణం చేసిన మహనీయుడు ఆయనేనని మంత్రి తెలిపారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని దొమ్మేటి వెంకటరెడ్డి సేవలను గుర్తించిన కూటమి ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేలా అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్లకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుత్తుల సాయి, గంధం పళ్ళశీ రాజు, చిక్కాల గణేష్, మోకా సుబ్బారావు, స్థానిక శెట్టిబలిజ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో ఘనంగా పరిటాల రవీంద్ర 68వ జయంతి వేడుకలు





**పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించిన సునీత, పరిటాల శ్రీరామ్ కుటుంబ సభ్యులు**

**భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు**

**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 30** మాజీ మంత్రి, టీడీపీ నేత పరిటాల రవీంద్ర ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారని... ఆయన ఆశయాల సాధన కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. అనంతపురం జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పరిటాల రవీంద్ర 68వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల ఘాట్ వద్ద పెద్ద ఎత్తున జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తమ కుటుంబ సభ్యులతో కలసి పరిటాల ఘాట్ వద్ద నివాళు



లర్పించారు. అనంతరం వందలాదిగా తరలివచ్చిన అభిమానులు ఘాట్ వద్ద నివాళులర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి రవి ఘాట్ కు నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సునీత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పరిటాల సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ పరిటాల రవి అంటే ఒక పేరు కాదని అది ఒక చరిత్ర అని అన్నారు. అందుకే ఆయన మరణించి ఇన్నేళ్లు గడిచిన ప్రజలు అదే అభిమానాన్ని చూపిస్తున్నారన్నారు. ఒకప్పుడు అనేక పోరాటాలతో పేదల పక్షాన నిలిచిన పరిటాల రవీంద్ర..మంత్రి అయ్యాక ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. అయితే పేరూరు జలాశయానికి శాశ్వతంగా నీరు అందించాలన్నది ఆయన లక్ష్యమని అది త్వరలోనే నెరవేరుస్తామని పరిటాల సునీత అన్నారు రవి ఆశయ సాధన కోసం శ్రీరామ్ ప్రతినిత్యం పనిచేస్తారని ఆమె స్పష్టం చేశారు. పరిటాల రవికి రాప్తాడు, పెనుకొండ, ధర్మవరం ప్రాంతాలంటే చాలా ఇష్టమని.. ఆయనపై చూపిన ప్రేమే నేటికీ మాపై చూపిస్తున్నారని శ్రీరామ్ అన్నారు. ప్రజలు, అభిమానులు పెట్టుకున్న నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా.. పనిచేస్తామని తెలిపారు.

# ప్రభాకర్ బాబు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలి





**క్రీడలు అభివృద్ధికి కృషి చేద్దాం**

**ప్రభాకర్ బాబుకు ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఘన సన్మానం**

**మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏపీ ఒలంపిక్ అసోసియేషన్**

**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 30** ప్రభాకర్ బాబు రాబోవు రోజుల్లో క్రీడల్లో మరిన్ని ఉన్నత పదవులకు చేరుకోవాలని క్రీడా సంఘాల్లో రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో ఎదగాలనిక్రీడలు అభివృద్ధికి అన్ని క్రీడా అసోసియేషన్లు ఐకమత్యంతో కృషి చేయాలని జిల్లాలో ఎంతోమంది ప్రతిభ ఉన్న యువ క్రీడాకారులు ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందనిక్రీడాభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు వెళ్లాలని ఏపీ ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అన్నారు అనంతపురం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో ఇటీవల ఏపీ లాన్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన ప్రభాకర్ బాబుకు సన్మాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ చౌదరి అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో ఏపీ టెన్నిస్అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బాబ్జి ఖాదర్ బాషా టైక్వాండో అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ వెంకటేశులు వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి గువ్వల శ్రీకాంత్ రెడ్డి శ్రీధర్ రెడ్డి కుల్లాయి స్వామి కిషోర్ రఘు శ్రీనివాసులు రవి తిప్పయ్య మురళినాగరాజు రమేష్ రెడ్డిఒలంపిక్









అసోసియేషన్ జిల్లా సభ్యులు ఖాదర్ భాష రమేష్ వెంకటకృష్ణ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో టెన్నిస్ అసోసియేషన్ రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని ప్రభాకర్ బాబు నాయకత్వంలో మరిన్ని టోర్నమెంట్లు నిర్వహించి జిల్లాలో ప్రతిభ ఉన్న టెన్నిస్ క్రీడాకారులను గుర్తించి వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు ప్రభాకర్ బాబు అనేక సంవత్సరాలుగా అనేక క్రీడా సంఘాల్లో పనిచేసిన అనుభవం ఉన్నదని ఇప్పుడు టెన్నిస్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందేందుకు ఈ ఎంపిక ఎంతగానో ఉపయోగపడుతుందని మచ్చ రామలింగారెడ్డి అన్నారు సమావేశ అనంతరం ప్రభాకర్ బాబును మచ్చ రామలింగారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు పెద్ద ఎత్తున క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని సన్మానించారు

## ప్రశాంతంగా ముగిసిన నీట్ పీజీ--పరీక్ష

**పకడ్బందీ ఏర్పాట్ల మధ్య విజయవంతంగా పరీక్ష నిర్వహణ**

**పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**




**అంకుశం న్యూస్ విజయవాడ, ఆగస్టు 30:** విజయవాడలో నీట్ పీజీ--2026 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. పరీక్షకు హాజరైన అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టి పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత, విద్యుత్, తాగునీరు తదితర అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచడంతో అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షకు హాజరయ్యారు. పీఎస్‌సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, శ్రీ విజయదుర్గ ఐటీ ఇన్ఫో సొల్యూషన్స్ (ఎనికేపాడు) కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి 12.30 గంటల వరకు నీట్ పీజీ--2026 పరీక్ష నిర్వహించారు. రెండు పరీక్షా కేంద్రాల్లో కలిపి మొత్తం 843 మంది అభ్యర్థులకు గాను 818 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. శ్రీ విజయదుర్గ ఐటీ ఇన్ఫో సొల్యూషన్స్ పరీక్షా కేంద్రంలో 530 మంది అభ్యర్థులకు గాను 512 మంది హాజరయ్యారు. పీఎస్‌సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కేంద్రంలో 313 మంది అభ్యర్థులకు గాను 306 మంది పరీక్షకు హాజరయ్యారు.

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పీఎస్‌సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించడంతో పాటు అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలను, భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేలా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా లేదా అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థుల ప్రవేశం, పరీక్ష నిర్వహణ ప్రక్రియ, భద్రతా చర్యలను పరిశీలించిన కలెక్టర్.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## పయ్యావుల కేశవ్‌ని కలసిన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి .



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 30** అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యుల క్యాంపు కార్యాలయంలో ఆదివారం గౌరవ రాష్ట్ర ఆర్థిక ఁ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ని ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనంతపురంలో పర్యటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**గుంతకల్లు ఎమ్మెల్యే కుమార్తెకు ఆర్టీసీ జోనల్ చైర్మన్ కుమారుడుల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ననారా చంద్రబాబు నాయుడు**





**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 30** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రంలో పర్యటించారు. నగరంలోని శిల్పారామం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ నుంచి బళ్లారి రోడ్డులో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షన్ హాల్ కు మధ్యాహ్నం 02:59 గంటలకు చేరుకుని.. అక్కడ జరిగిన మాజీ మంత్రి మరియు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తెకు మరియు ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు కుమారుడుల వివాహ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఆశీర్వదించి.. వారికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన వధూవరులు, గుంతకల్లు ఎమ్మెల్యే, ఆర్టీసీ జోనల్ చైర్మన్ కుటుంబ సభ్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గ్రూప్ ఫోటో దిగారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి శు భాకాంక్షలు తెలిపి బళ్లారి రోడ్డులో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షన్ హాల్ నుంచి మధ్యాహ్నం 03:10 గంటలకు బయలుదేరి నగరంలోని శిల్పారామం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు బయలుదేరి వెళ్లారు. – ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ఁ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి జగదీష్ మాజీ మున్సిపల్ చైర్మన్లు వైకుంఠం ప్రభాకర్ చౌదరి జెసి ప్రభాకర్ రెడ్డి జాయింట్ కలెక్టర్ ట్రైనింగ్ ఐఏఎస్ అధికారి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు అధికారులుతదితరులు పాల్గొన్నారు.